

HYDERABAD Movies
1961
హైదరాబాద్ మూవీస్ వారి
పెళ్ళికాని పిల్లలు
గంగాధరరావు.....
దర్శకత్వం సి.యస్.

తారాగణం

జగ్గయ్య	**జమున**
కాంతారావు	సూర్యకాంతం
రమణారెడ్డి	రాజశ్రీ
చలం	సూర్యకళ
హరనాథ్	పార్వతి
రామకృష్ణ	పద్మినీప్రియదర్శిని
పద్మనాభం	కృష్ణవేణి
కుటుంబరావు	హేమలత
	సుకుమారి

గుమ్మడి (గెస్టు ఆర్టిస్టు)

వేణూమాధవ్ — రామానుజం
(నూతన నటులు)

నేపథ్య గాయకులు:
శ్రీ ఘంటసాల, శ్రీమతి సుశీల,
ఈశ్వరి, లత.

నిర్మాత:
శ్రీ పి. గంగాధరరావు

దర్శకత్వం:
శ్రీ సి. యస్. రావు

సహాయ దర్శకత్వం:
శ్రీ పి. సాంబశివరావు

★

స్టూడియో:
శ్రీ సారధీ స్టూడియోస్
(హైదరాబాద్)

రిలీజ్:
రామకృష్ణ

టూకీగా టాకీ కథ

అనగనగా ఒక కుటుంబరావు. అతని భార్యపేరు సంతానలక్ష్మి. ఆయన అక్షరాలా కుటుంబరావు. ఆమె అచ్చంగా సంతానలక్ష్మి. వీళ్ళిద్దరూ అమాంతంగా అయిదుగురు ఆడపిల్లల్ని కన్నారు. హాయిగా పెంచారు. అందరుపిల్లలకి పెళ్ళీడు వచ్చేసింది. ఈ లోపున ఒక్కొక్క అమ్మాయీ ఒక్కొక్క విద్యలో ఆరితేరింది ఆ వివరాలు ఏమిటయ్యా అంటే —

పెద్దమ్మాయి - పే... ద్ద చదువు అనగా ఎమ్మే. పి. హెచ్. డీ. చదివింది. పేరు డాక్టర్ రమ. (షరా:- మందు లిచ్చే డాక్టర్ కాదు. వేదాంతంలో డాక్టర్)

రెండో అమ్మాయి - ఉమ. బియ్యే. బి. యల్. అభినవ ఊర్వశి. "నాట్యంలో నన్ను మించినవారు లేరు" అనే తగుమాత్రం అహంకారం గలది.

మూడో అమ్మాయి - వాణి. బియెస్సీ ఆనర్సు. చక్కగా సంగీతం పాడుతుంది. ఆ విద్యలో రెండో మూడో ఎన్నో డిగ్రీలుకూడా పుచ్చుకుంది.

నాలుగో అమ్మాయి - తార. ఆటల్లో సాటిలేని మేటి. టెన్నిస్ హాకీ మొదలైన క్రీడల్లో వెండి కప్పులూ, బంగారం మెడల్సు పుచ్చుకుంది.

అయిదో అమ్మాయి - రాధ. బియ్యే చదివింది. తియ్యగా తీరుగా ఉంటుంది. ఊరికే కూర్చోడ మెందుకని ఉద్యోగం చేస్తోంది.

ఇక్కడ దాకా చదివిన పాఠకులకి ఒక చిన్న సందేహం రావచ్చు! అయిదుగురు ఆడపిల్లలకి ఇంతేసి చదువులు చెప్పించడానికి ఎంత ఖర్చు అయిందా అన్న ప్రశ్న జనించవచ్చు! అయింది. చాలా ఖర్చయింది. పిల్లల తండ్రి కుటుంబరావుగారికి మించిన ఖర్చయింది. ఆదాయాన్ని మీరిన ఖర్చంటే అప్పు చేయక తప్పదుగా! కుటుంబరావు తన స్నేహితుడు గోపాలరావు దగ్గర ఇరవై వేల దాకా బదులు పుచ్చుకొని ఎందుకేనా మంచిదని వద్దన్నా ఒక ప్రోనోటు కూడా రాశాడు.

ఈ గోపాలరావు ఒక జమీందార్. ఎంతో మంచివాడు. ఈయనగారికి పాపం పిల్లలులేరు. అంచేత వేణు అనే అబ్బాయిని పూర్వం పెంచుకున్నాడు. దత్తత చేసుకున్న ముహూర్తం ఎలాంటిదోగాని గోపాలరావు భార్య గొడ్రాలనుకున్నది కాస్తా నెలతప్పింది. ఒకమగబిడ్డనేకంది. శేఖర్ అని పేరు పెట్టారు. దత్త పుత్రుణ్ణీ, కన్నకొడుకునీ గోపాలరావు సమానంగానే చూసుకుంటున్నా అతని భార్య రాజమ్మకి సహజంగా స్వంతకొడుకు మీదనే వల్లమాలినఅభిమానం.

ఈ యిద్దరు కొడుకులూ పెగిరి పెద్దవాళ్ళయ్యారు. దత్తుడు వేణు మెత్తనివాడు. చిన్నవాడు చెడ్డగుణాలన్నీ అలవర్చేసుకొని చెడ్డవాడిగా స్థిరబడిపోయాడు. ఎంత అమ్మా నాన్నా అయినా చెడ్డపన్లు చేయడానికి డబ్బులివ్వరు కనుక దొరికిన ప్రతిచోటా అప్పులు చేయడం మొదలెట్టాడు. ఈ సంగతులు కొన్నాళ్ళదాకా గోపాలరావుకి తెలియవు. ఆయన అసలే జబ్బు మనిషి. అతడు మంచం పట్టేక కన్నకొడుకు తిన్నగా ప్రవర్తించడం లేదని తెలిసింది. గోపాలరావు గుండెల్లో రాయిపడింది. ఆస్తిలో సగమైనా చెడ్డవాడి చేతిలో పడితే హారతి కర్పూరంలాగ హరించుకు పోతుందని ఆయనకు తెలుసు. అందుచేత మొత్తం ఆస్తి దత్తుడుకే యిద్దామనుకున్నాడు. ఇద్దరు కొడుకులూ ఇంటిదగ్గరలేరు. పెద్దవాడు పట్నంలో పెద్దచదువు చదువుకుంటున్నాడు. చెడ్డవాడు అడ్డమైన తిరుగుళ్ళు తిరుగుతూ చిద్విలాసంగా ఎడ్రస్ తెలియని చోట ఎక్కడో ఉంటున్నాడు. గోపాలరావు ఇద్దరు కొడుకులకు టెలిగ్రాము లిప్పించాడు వెంటనే రమ్మని.

నిజానికి మన టాకీ కథ యిక్కడ మొదలవుతుంది. ఇక మీదట టూకీగా అంతా చెప్పదలచుకున్నాం కనుక ఇంత విపులమైన ఉపోద్ఘాతం చెప్పక తప్పలేదు. టెలిగ్రాం అందగానే పరీక్షలుకూడ రాయకుండా వేణు యింటికి వెళ్ళాడు.

టెలిగ్రాం అందినా శేఖర్ ఇంటికి వెళ్ళలేదు. వాళ్ళ రైతు కూతురు సీతని రహస్యంగా గుళ్ళో పెళ్ళి చేసుకొని రాసక్రీడలో తేలుతున్నాడు కాబట్టి. ఈలోగా యింకో టెలిగ్రాంకూడా వచ్చింది. "నాన్న నిజంగా చచ్చిపోతాడేమో. ఆఖరి ఘడియల్లో పక్కన లేకపోతే ఆస్థి యివ్వడు" అని మనసులో అనుకుని పెళ్ళి చేసుకున్న అమ్మాయిని ఆమె కర్మానికి వదలివేసి ఎకా ఎకిని వెళ్ళిపోయాడు.

గోపాలరావు మొత్తం ఆస్థి దత్తుడికి ఇచ్చి చనిపోయాడు. పోయేముందు పెళ్ళాంతో తన స్నేహితుడు కుటుంబరావు వద్ద బాకీ వసూలు చెయ్యవద్దని చెప్పి మరీ పోయాడు.

పెద్దవాడు శేఖర్ చేతికి ఆస్తి రాలేదని చెయ్యవలసినంత రాద్ధాంతం చేశాడు. తల్లి మొఖం చూసి వేణు ఆస్థిమీద అధికారం వదలుకొని మళ్ళా హైదరాబాద్‌కే వెళ్ళిపోయి తన స్నేహితుడు హరి వద్ద ఉంటున్నాడు.

ఈ హరికి ఫొటోగ్రాఫర్ స్టూడియో వుంది. తన పెళ్ళికాని పిల్లలకు ఫొటోలు తీయించి సంబంధాలకోసం బంధువులకు పంపించాలని కుటుంబరావుగారు ఫొటోలు తీసే హరినీ వేణుని కలుసుకున్నాడు. ఈయన కలుసుకొనేలోగా వేణూ రాధని యధాలాపంగా కలుసుకొని మొదటి చూపులోనే హృదయం కాస్తా ఆ అమ్మాయి కిచ్చేశాడు.

అన్నట్టు యీ కథ టూకీగా చెప్తాం అని వివరంగా చెప్తున్నట్టుంది. టూకీగానే చెప్తాం.

రాధా వేణూ ప్రేమించుకున్నారు. పెళ్ళి చేసుకోదలిచారు. కుటుంబరావునీ సంతానలక్ష్మినీ వేణు చూశాడు. వాళ్లూ అంగీకరించారు. అయినా సంతానలక్ష్మి షరతు ఒకటి పెట్టింది. "పెద్దమ్మాయిల పెళ్ళి కానిదే ఆఖరి దానికి ఎలాగయ్యా పెళ్ళి చేయడం? అంది. పెద్దమ్మాయిలవి గొంతెమ్మ కోర్కెలు. వాళ్ళ వాళ్ళ విద్యల్లో వాళ్ళకి సమాన మైనవాళ్ళనో వాళ్ళ తల దన్నే వాళ్ళనో తప్ప పెళ్ళి చేసుకోమని భీష్మించుకు కూర్చున్నారు.

వాళ్ళ పెళ్ళిళ్ళు అయితేగాని తన పెళ్ళి కాదు కనుక వేణు కాబోయే వదినలకి రాబోయే భర్తలకోసం వెతకడం మొదలెట్టాడు.

విఘ్నేశ్వరుడి పెళ్ళికి వెయ్యి విఘ్నాలట. పాపం! వేణు అష్ట కష్టాలూపడి సంబంధాలు తెస్తూవుంటే అడు గడుగునా విఘ్నమే! అందమున్న వాళ్ళకి అర్హతలేదు. అర్హత ఉన్నవాళ్ళకి అందంలేదు. రెండూ వున్నవాళ్ళు దొరకడంలేదు.

ఈ కష్టాలు చాలనట్టు తన తమ్ముడు శేఖరే వేణుకి అడ్డు వచ్చాడు. ఒకనాడు వీధంట పోతూ రాధ శేఖర్ కళ్ళ పడింది. వెంటనే ఆ తుంటరి ఆ అమ్మాయిమీద కన్ను వేశాడు. ఏమైనా సరే ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవా లనుకున్నాడు.

వీటన్నిటినీ మించిన మరో పెద్ద చిక్కు చక్కు వచ్చింది. వేదాంతంలో డాక్టరైన రమ అసలు పెళ్ళే చేసుకోను పొమ్మంది. అందరికన్నా పెద్ద దానికి ముందుగా పెళ్ళయితేనే తప్ప మిగతా వాళ్ళకి సంబంధాలు చూసినా లాభంలేదు. రమని పెళ్ళికి సుముఖురాల్ని చేయడం ఒక పెద్ద సమస్య అయింది.



అబ్బే! ఈకథ టూకీగా చెప్తామని వివరంగా చెప్తున్నాం! నిజానికి యిది టూకీగా చెప్పలేం! కాబట్టి "పెళ్ళికాని పిల్లలకి" పెళ్ళిళ్ళు అయాయో లేదో సినిమా చూసి తెల్సుకోండి! మీకు సాధ్యమైతే మాకుకూడ ఈ కథ టూకీగా చెప్పండి.

.... సెలవు ....



★ పాటలు ★

—:o:—



రచన: ఆరుద్ర

పాడినవారు: ఘంటసాల - సుశీల

పాట 1.

సీత - శేఖర్.

శేఖర్: చల్లనిగాలి చక్కని తోట - పక్కన నీవుంటె పరవశమే కాదా ॥చల్లని॥
అందాలనీ ఓర చూపులు నను - బంధించు బంగారు గొలుసులు
నీ చిరునవ్వులే జాబిలి రేకలు - వికసించెను నా వలపుల
లేతలపుల కలువలు ॥చల్లని॥
సీత: ఈ రేయి ఈ హాయి మరువకు ఇక - నా చేయి ఏనాడు విడువకు
శేఖర్: నీ అనురాగమే కమ్మని తుమ్మెద
నను పిలచెను మురిపించెను - నీ సొగసులు పువ్వులు ॥చల్లని॥



రచన: ఆరుద్ర

పాడినవారు: ఘంటసాల

పాట 2.

వేణు

మొన్న నిన్ను చూశాను - నిన్న మనసు కలిపాను
నేటి నుండి నిన్నే దలచి - వెర్రివాడ నైనాను ॥మొన్న॥
లోకానికి చల్లని గాలి - నా పాలిట వడ గాలి
పగలే పెనుచీకటి కాగా - నీ మోమే జాబిలి
తాళలేను జాలి దలిచి - నీ వానిగ చేయాలి ॥మొన్న॥
కనులు తెరచి జగమే మరచి - కలలు వేయి కంటాను
కలలోను మేను మరచి - చెలి మాటే వింటాను
నాలోగల తీయని బాధ - ఎలా నీకు తెలిపేది ॥మొన్న॥

రచన: ఆరుద్ర

పాడినవారు: సుశీల



పాట 3.

రాధ

తెలియని హాయి ఇది ఎందుకో-పులకించెను నా మది ॥తె॥
నిలువదు మనసు నిదురే రాదు
కమ్మని వెతలో నెమ్మది లేదు - తలచిన చాలు తానే ఎదురై
తన్మయ మొందితి సఖి ఎందుకో - పరవశమాయెను మది ॥తెలి॥
మానస మురళీ మంజుల రవళి
మధు రిమ యెదలో నింపిన దెవరో - నాలో నేనే నాదము వినుచు
నాట్యము చేసితి చెలి ఎందుకో - పరవశమాయెను మది ॥తెలి॥



రచన: ఆరుద్ర

పాడినవారు: ఘంటసాల - సుశీల

పాట 4.

రాధ - వేణు

వేణు : నా లోని మధుర ప్రేమ లోలోన దాచలేను
నీ ముందు ఎందువలనో నేనేమి తెలుపలేను॥ నాలోని॥

రాధ : నీ లోని మధుర ప్రేమ మును ముందె వింటి నోయి
నును సిగ్గువేసె నోయి వేరేమి తెలుపకోయి ॥నాలోని॥

వేణు : మేఘాల దారిలోన పయనించు చందమామా
ఏకాంత సీమలోని మావైపు చూడకోయి
మాగాథలన్ని నీవు లోకాన చాటకోయి – ॥నాలోని॥

రాధ : మనసైనవాడు ఇపుడే మదిలోని మాట తెలిపె
నాచేత చేయివేసి ప్రియమైన బాసచేసె
దయచేసి చందమామ దీవించి సాగవోయి ॥నాలోని॥

రచన: ఆరుద్ర

పాడినవారు: సుశీల



పాట 5.

వాణి

ప్రణయ వీధిలో ప్రశాంత నిశిలో
ఒయ్యారి పిలిచింది ఒకసారి ఆగుమా కృష్ణా ॥ప్రణయ॥
వేచి వేచి చెలి విరహాన మునిగింది
నినువీడి జవరాలు తను బ్రతుకలేనంది
వేణువు నూది ప్రాణము పోసి
వేవేగ లాలించు మా మువ్వ గోపాల ॥ప్రణయ॥



రచన: ఆరుద్ర

పాడినవారు: ఘంటసాల

పాట 6.

బ్రహ్మం

ప్రియతమా రాధికా రావే - రయమున కలియవే ప్రేమాభిసారిక ॥ప్రియ॥
పరువము నీమేను పరుగులు తీయ - చరణాల కింకిణులు స్వరమేళపాడ ॥ప్రియ॥
కడవ నిడుకొని కలహంస నడతో - తడవ తడవకు దారులు వెదికి
అడుగులు తడబడ నడుమల్లాడ - వడి వడిగ నడిచేటి వనితా లలామ ॥ప్రియ



రచన : ఆరుద్ర

పాడినవారు : ఈశ్వరి - లత

పాట 7.

గంగ - పార్వతి

ఓం ఓం ఓం

పార్వతి : పరులమేలు కోరి గరళమ్ము భుజియింప - ప్రాణనాథుబాధ కానజాల
సత్వరమ్ము పతికి చలువ గూర్చెడు రీతి - తెల్పరేల కోటి వేల్పులార

పార్వతి : ఎవరివే నీ వెవరివే
శివుని తలపై చెంగలించే - యువతిరో నీవెవరివే

గంగ : గంగనే శివ గంగనే
సురల పంపున గరళ కంఠుని - శిరసుపై నెలకొంటినే

పార్వతి : ఘనత గలదాననే ఎనలేని - ఘనతగలదాననే
కలికీ మహిమలు కావించగలనే - కయ్యాన వయ్యారి కలహించవలదే

గంగ : నీతో పోటీకి నే రాలేదే - నెలతా నావిధిని వారించవలదే
ఘనతగల దాననే ఎనలేని - ఘనతగలదాననే



రచన : ఆరుద్ర

పాడినవారు : ఘంటసాల - సుశీల

పాట 8.

వేణు : అనగనగా ఒక చిన్నది - ఆకాశంలో నున్నది
అక్కలపెళ్ళి అయ్యేదాకా -
చిక్కను పోవోయ్ అన్నది ॥అనగా॥

రాధ : పరులకు పెళ్ళి జరిపేవాడు - వలచిన దానిని మరిచాడు

వేణు : మరిచా ననుకొని తలచే లోగా - మగువ చెంతనే నిలచాడు

శంకర్ : అనగనగా ఒక చిన్నది - అభినవ ఊర్వశి నన్నది
ఓడిన వెంటనె మనసును గెలచి - ఒయ్యారముగ నున్నది

ఉమ : ఆటల పాటల ఆడువారిని - ఆడించుట మీ పరిపాటి

శంకర్ : వాలు చూపుతో కీలు బొమ్మలా - ఆడించకు నను వగలాడి

వాణి : తీయని పాటల హాయిగపాడే - కోయిల ఏదో కోరినది
తన మది దోచిన పాటగానికి - దాసురాలిగా మారినది

చంద్రం : అనగనగా ఒక చిన్నది - అతిశయ మెంతో వున్నది
రౌడీ మూకలు రభస చేయగ - రక్షించండోయ్ అన్నది

తార : ఎందరినైన ఎడమచేతితో - కిందికితో నేనీకు సలాం

చంద్రం : అంతటి ధీరుడు అంతటి వీరుడు - అయినా దిడుగో నీకు గులాం.

*

టెక్నీషియన్సు

మాటలు, పాటలు శ్రీ ఆరుద్ర

సంగీతం శ్రీ వేణు

నృత్యం శ్రీ చిన్ని - సంపత్

కళ శ్రీ పి. సూరన్న, బి. ఏ.

ఎడిటింగ్ శ్రీ సంజీవి

అసోసియేట్ ఎడిటర్

శ్రీ డి. వి. కృష్ణారావు

ఫొటోగ్రఫీ శ్రీ జె. సత్యనారాయణ

ఆపరేటివ్ కెమెరామెన్ శ్రీ సుఖదేవ్

స్టిల్స్ శ్రీ పి.యస్. మూర్తి ప్రకాశ్

సౌండ్ శ్రీ పి. కృష్ణరాజు

మేకప్ శ్రీ ఎ. పోతరాజు

ప్రొడక్షన్ శ్రీ పి. హరిప్రసాదరావు

శ్రీ యస్. వి. కృష్ణ

అసిస్టెంట్లు

శ్రీ సూర్యకుమార్

శ్రీ శ్రీహాగిరావు

శ్రీ రామకృష్ణ, శ్రీ లక్ష్మణరావు

శ్రీ గోఖలే

శ్రీ సుబ్బారావు & రాజు